నమస్తే తెలంగాణ
జోగుళాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 4 ఫిబ్రవరి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY



జూరాల ప్రాజెక్టుపై రైతులతో కలిసి ధర్నా చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కృష్ణా జలాల కోసం పోరాటం

- ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకిఅ ప్పగించినప్రభు త్వం
- సాగునీటినిర వ్వహణచే తగాకనేకా ంగ్రెస్ నిర్ణయం
- రేవంత్‌ప్రభుత్వ అ సమర్థతను ఎండగడుతాం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- జూరాల డ్యాంపైరై తులతో కలిసి ధర్నా

గద్వాల, ఫిబ్రవరి 3 : కృష్ణా జలాల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులను కృష్ణాబోర్డు పరిధిలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడాన్ని నిరసిస్తూ శనివారం ధరూర్ మండలంలోని జూరాల ప్రాజెక్టుపై రైతులతో కలిసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బండ్ల మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసి సాధించినట్లు గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తిరిగి కేంద్రం చేతుల్లో ప్రాజెక్టులను పెట్టిందని ధ్వజమెత్తారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసి రేవంత్‌రెడ్డి తన స్వార్థం కోసం ఇక్కడి ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించడంతో పొలాలన్నీ ఎడారిగా మారే అవకాశం ఉన్నదని వాపోయారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మనుగడ సాధించడం కష్టమన్నారు. సాగునీటి నిర్వహణ చేతగాక రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని దుయ్యబట్టారు. వీరి అసమర్థతను ప్రజల్లో ఎండగడుతామని హెచ్చరించారు. గురువారం కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రాజెక్టుల కింద ఉన్న అవుట్‌లెట్స్‌ని ఈఎన్‌సీ బోర్డుకు అప్పగించారనేది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బోర్డు సమావేశ మినిట్స్‌ను పరిశీలిస్తే అసలు విషయం బయట పడుతుందని చెప్పారు. ఇక్కడి ప్రాజెక్టులకు కృష్ణా రివర్స్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించలేదని బోర్డుతో చెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అంటే నీళ్లు ఒక్కటే కాదని ఆయకట్టు సాగు, కాల్వలు, తాగునీటిని అందించే కాల్వలు, ఇతరత్రా బోర్డుకు అప్పగిస్తే తెలంగాణకు అనుకున్న స్థాయిలో నీరు ఎక్కడి నుంచి వస్తుందని నిలదీశారు. గతంలో ఏ అధికారి లేనప్పుడే కృష్ణానీళ్లు మనకు అందలేదని, శ్రీశైలం నుంచి రాయలసీమకు వందలాది టీఎంసీలు సీమ నేతలు అక్రమంగా తరలించుకుపోతున్నా కృష్ణాబోర్డు ఏనాడూ అడ్డుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం పదేళ్లుగా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించకుండా అడ్డుకున్నదని తెలిపారు. కృష్ణా జలాల్లో జవహర్ నెట్టెంపాడుకు 21 టీఎంసీలు, రాజీవ్ భీమాకు 20 టీఎంసీలు, కోయిల్‌సాగర్‌కు 3.9 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉందని తెలిపారు. కృష్ణా జలాలను బోర్డుకు అప్పగిస్తే జోగుళాంబ గద్వాల జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు కర్ణాటక, మహారాష్ట్రతోపాటు తెలంగాణలోని దిగువన ఉన్న ప్రియదర్శిని జూరాల, నెట్టెంపాడ్ ప్రాజెక్టులు నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయనన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనుక్కు తీసుకోవాలని సూచించారు. లేకుంటే ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్, నాయకులు రఘురెడ్డి, జంబు రామన్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, కురుమన్న, చంద్రాములు, ఈశ్వర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



జూరాల ప్రాజెక్టు వద్ద అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్‌ఈగా ప్రభాకర్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 3 : మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్‌ఈగా నారాయణపేట జిల్లా ఎస్‌ఈ ప్రభాకర్‌కు ఉన్నతాధికారులు బాధ్యతలను అప్పగించారు. నూతన ఎస్‌ఈ వచ్చే వరకు ప్రభాకర్ కొనసాగనున్నారు. మహబూబ్‌నగర్ ఎస్‌ఈ ఎన్‌ఎస్‌ఆర్ మూర్తి ఇటీవల బదిలీ అయ్యారు.



## హైకోర్టు జడ్జిపర్యటన

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ/పాలమూరు, ఫిబ్రవరి 3 : మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం హైకోర్టు జడ్జి జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎస్‌వి.శ్రవణ్‌కుమార్ పర్యటించారు. జ్యుడీషియల్ అధికారుల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన జడ్జిని కలెక్టర్ రవి నాయక్, ఎస్పీ హర్షవర్ధన్, జిల్లా జడ్జి పాపిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం జడ్జిని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మధుసూదన్‌కుమార్ శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీ మహేశ్, రెవెన్యూ, కోర్టు అధికారులు ఉన్నారు.



జూరాల ప్రాజెక్టు (ఫైల్)

# ప్రాజెక్టులు ప్రశ్నార్థకం?

- కేఆర్‌ఎంబీకి అప్పనంగా ప్రాజెక్టుల అప్పగింత
- ఇక నిర్వహణ జలవనరుల శాఖ పరిధిలోకి..
- శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం కూడా..
- డైలమాలో జూరాల, భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, ఎంజీకేఎల్‌ఐ ఆయకట్టు
- ఉమ్మడి పాలమూరు జిల్లా రైతుల్లో ఆందోళన
- మన ప్రయోజనాలను రేవంత్ సర్కారు తాకట్టు పెట్టిందంటూ ఆగ్రహం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : మన ప్రాజెక్టుల నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా కాకముందే పలు డ్యాంలను కృష్ణా నీటి యాజమాన్య బోర్డుకు అప్పనంగా అప్పగించింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతోపాటు శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాన్ని కూడా కేంద్రం స్వాధీనం చేసుకోవడం తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురైన మహబూబ్‌నగర్ జిల్లాలో మళ్లీ నాటి దుస్థితి తలెత్తే అవకాశం ఉన్నదని మేధావులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణానది రాష్ట్రంలో ప్రవేశించేది ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అయినా ఆరు దశాబ్దాలుగా నీళ్లు లేక ఈ ప్రాంతాన్ని ఎండగట్టారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక పెండింగ్ ప్రాజెక్టులు కం ప్లీట్ చేసుకుని.. 2018 నుంచి సాగునీరు పుష్కలమైంది. దీంతో గతంలో బీళ్లుగా ఉన్న భూములు సైతం సాగుకు అనుకూలంగా మారాయి. పచ్చని పంటలతో ఈ ప్రాంతం మరో కోనసీమను తలపిస్తూ సస్యశ్యామలమైంది. బంగారు పంటలు పండించడంతోపాటు భూ ముల ధరలకు రెక్కలు రావడంతో రైతులు ఆర్థికంగా ఎదిగారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల రూపురేఖలే మారాయి.

### ఉమ్మడి జిల్లాపై ప్రభావం..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఒక్కసారిగా అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి. ఈలోపు కేంద్రం జల శక్తి శాఖ కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడంతో ఉమ్మడి జిల్లాపై తీవ్ర ప్రభావం చూపనున్నది. ప్రభుత్వం మారినా ఈ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పటికీ జిల్లా ప్రయోజనాలను తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసమని బీఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్రం చేతులెత్తేసి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని, శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని అప్పజెప్పడంతో ఆందోళన వ్యక్తమవుతున్నది. అంతేగాక జూరాల ప్రాజెక్టుపై నిర్మించిన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలు కూడా ప్రశ్నార్థకంగా మారాయి. ఈ ప్రాజెక్టులన్నింటికీ బచావో ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం నికర జలాల కేటాయింపు కూడా ఉన్నది. ఎగువ, దిగువ విద్యుత్ కేంద్రాలు కూడా నిర్మించారు. ప్రస్తుతం ఈ అన్ని ప్రాజెక్టులపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో గద్వాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శనివారం జూరాల ప్రాజెక్టుపై రైతులతో ధర్నాకు దిగి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

### ఎంజీకేఎల్‌ఐ సైతం అప్పగింత..

ఉమ్మడి జిల్లాలో అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని కేంద్ర రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు స్వాధీనం చేసుకున్నది. ఈ ఎత్తిపోతల పథకం కింద కందనూలు జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాలకు సాగునీటిని అందిస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అనుసంధానంగా మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేసింది. ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలు, 81 మండలాలకు తాగునీరు అందించే ఈ పథకం ద్వారా అనేక ఆవాసాలకు రోజూ నల్లా ద్వారా నీళ్లు సరఫరా అవుతున్నాయి. ఈ ఎత్తిపోతల పథకం కేంద్ర ఆధీనంలోకి వెళ్లడంతో తీవ్ర ప్రభావం పడుతున్నది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పాలమూరు వరప్రదాయినిగా మారింది. కృష్ణానదికి ఎప్పుడు వరద వచ్చినా కల్వకుర్తి లిఫ్టులు ఓపెన్ చేసి కిందికి నీళ్లు వదిలేటోళ్లు.. ప్రస్తుతం బోర్డు పరిధిలోకి వెళ్లడంతో కేంద్రం నిర్వహించిన ప్రకారంగానే సాగునీరు అందే అవకాశం ఉన్నది. ఇదే జరిగితే ఉమ్మడి జిల్లా మళ్లీ ఎడారిగా మారే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం..

కేంద్రం శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని కూడా స్వాధీనం చేసుకున్నది. దీంతో విద్యుత్ వినియోగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం కనిపిస్తున్నది. ఈ విద్యుత్ కేంద్రంలో ఎక్కువగా ఉమ్మడి జిల్లా వాటా ఉన్నది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కూడా బోర్డు పరిధిలోకి వెళ్లడంతో భవిష్యత్తులో కరెంట్ కష్టాలు తప్పేలా లేవు. ఇక మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే ఉండనున్నది. దీంతో ఉమ్మడి జిల్లాకు రావాల్సిన వాటాలో కోతపడే అవకాశం ఉన్నదని మాజీ విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు. ఉత్పత్తి అయిన మొత్తం విద్యుత్‌ను పంపిణీ చేయాలన్నా కేంద్రం నిర్ణయమే ఉంటుందే తప్పా రాష్ట్రానికి సంబంధం ఉండదని అంటున్నారు. ఇటు జూరాల వద్ద నిర్మించిన ఎగువ, దిగువ విద్యుత్ కేంద్రాలపై కూడా ప్రభావం ఉండనున్నది. వరద వచ్చినప్పుడు వాడుకునే అవకాశం ఉండేది.. ఇప్పుడు అంతా కేంద్రం చెప్పినట్లు వినాల్సిందే..

### మరో మూడు ప్రాజెక్టులపై..

కృష్ణానది జలాల వినియోగం కోసం అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి పాలమూరు జిల్లాకు నికర జలాలను కేటాయించింది. భీమా ప్రాజెక్టుకు 20 టీఎంసీలు, నెట్టెంపాడు ప్రాజెక్టుకు 20 టీఎంసీలు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు 10 టీఎంసీల చొప్పున నిర్ణయించింది. జూరాల ప్రాజెక్టు కూడా లక్ష ఎకరాలకు నీరు అందేలా డిజైన్ చేశారు. కుడి, ఎడమ కాల్వలతోపాటు సమాంతర కెనాల్‌కు వరద వచ్చినప్పుడు కిందికి వదిలే అవకాశం ఉండేది. ఇప్పుడు నీటివిడుదల మొత్తం కేంద్రం చేతుల్లోకి వెళ్లింది. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. రివర్ బోర్డు చేతిలోకి ప్రాజెక్టులు వెళ్లడంతో సాగునీటతోపాటు మంచినీటికీ కష్టాలు తప్పవని పలువురు సూచిస్తున్నారు.



నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# లక్ష్మన్నకు ప్రేమతో..

- ఘనంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు
- వాడవాడనా కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్
- జడ్చర్లలో 1,023 మంది రక్తదానం..
- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 3 : మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్లలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. శనివారం జడ్చర్లలో లక్ష్మారెడ్డికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కావేరమ్మపేట, జడ్చర్ల, బాదేపల్లి పట్టణాల్లో జరిగిన కేక్‌కటింగ్‌కు లక్ష్మారెడ్డితోపాటు శ్రీనివాస్‌గౌడ్ కూడా హాజరయ్యారు. స్థా నిక వేంకటేశ్వరస్వామి ఆలయం లో పూజలు చేశారు. అనంతరం స్థానిక చంద్ర గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. శిబిరంలో రక్తదానం చేసిన 1,023 మందికి లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎంబీ మెడిక ల్ దవాఖాన నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మా రెడ్డికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజినీసాయిచంద్, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు

## సైన్స్‌ఫెయిర్.. అదుర్స్





ఎగ్జిబిట్లతో విద్యార్థులు

పాలమూరు, ఫిబ్రవరి 3 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న అపెక్స్ సెంట్రల్ స్కూల్‌లో శనివారం సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్‌ను తల్లిదండ్రులు తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పర్వేజ్, భీమలింగం మాట్లాడుతూ ఫిబ్రవరి 28న సైన్స్‌డేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించామని, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులున్నారు.







చేనేత హస్తకళలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వస్తువులు

# చేనేత హస్తకళా.. భళా

- రెండు వేల రకాల వస్తువుల విక్రయాలు
- 9వ తేదీ వరకు అమ్మకాలు
- స్థానికుల ఆదరణ
- మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన నిర్వాహకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 3 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ భళా అనిపిస్తున్నది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, వరంగల్, వెంకటగిరి, మంగళగిరి, చీరాల, ఉప్పాడ, కంచి, ధర్మవరం వంటి చీరలను స్టాళ్లల్లో విక్రయిస్తున్నారు. పట్టువస్త్రాలు, డ్రెస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్, టవల్స్ వంటి ఎన్నో చేనేత వస్త్రాలను అమ్ముతున్నారు. అంతేకాకుండా కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, నిర్మల్ టాయ్స్, హైదరాబాద్ ముత్యాలు, మైసూర్ రోజ్‌ఉడ్, సహారన్ పూర్ ఉడ్‌కార్వింగ్, వరంగల్ లెదర్ బ్యాగులు, బంజారా ఎంబ్రాయిడరీ, బెంగాల్ జ్యూట్ బ్యాగ్ వంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సుమారు రెండువేల రకాల వస్తువులను ప్రదర్శనలో ఉంచారు.